# ట్రాఫిక్ నిబంధనలకు పాతర

- నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తున్న ఆటో డ్రైవర్లు
- అధిక లోడ్ తో ప్రయాణాలు సాగిస్తున్నా చర్యలు శూన్యం
- ప్రమాదాలు జరుగుతున్నా ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అధికారులు
- నాగాయలంక ఘటనలో 11 మందికి గాయాలు
- పట్టించుకోని పోలీసు, రవాణా శాఖ



**(ఆంధ్రప్రభ - కృష్ణా బ్యూరో):** ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించే పోలీసు, రవాణా శాఖ అధికారులు కళ్లముందే మితిమీరిన వేగం, అధిక లోడుతో ప్రయాణాలు సాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవటం లేదు. ఉదాసీన వైఖరి కారణంగా జిల్లాలో ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదం నిరంతరం జరుగుతూనే ఉంటు న్నాయి. బ్లాక్ స్పాట్లు గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు చెబుతున్నా అధిక లోడింగ్తో ప్రయాణాలు సాగిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించకపోవటంతో పలు చోట్ల ప్రమాదాలు జరిగిన ప్రాణాలు కోల్పోవటం, గాయపడటం వంటివి జరుగుతున్నాయి. ఆటోలో డ్రైవర్తోపాటు ముగ్గురిని మాత్రమే ఎక్కించుకుని ప్రయాణాలు సాగించాలని నిబంధనలు ఉన్నప్పటికీ డ్రైవర్లు వాటిని పాటించటం లేదు.కృష్ణా జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆటో డ్రైవర్లు అధిక లోడుతో ప్రయాణాలు సాగిస్తున్నారు. డ్రైవర్తో సహా ముగ్గురు మాత్రమే ఆటోలో ప్రయాణించాల్సి ఉన్నప్పటికీ 20 మంది ఆటోల్లో ఎక్కించి కిక్కిరిసి ప్రయాణాలు సాగిస్తున్నారు. ఇందుకు నిదర్శనం గురువారం అవనిగడ్డ నియోజకవర్గం నాగాయలంక పట్టణంలో జరిగిన ప్రమాదమే. మొత్తం 15 మంది ప్రయాణీకులను ఎక్కించుకుని వెళ్తున్న ఆటో నాగాయలంకలో బోల్తా పడటంతో 11 మంది వరకు గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన కొందరిని మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి





రిఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇక్కడి దాకా బాగానే ఉన్నప్పటికీ ఆటో డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా కూలీలను ఎక్కువ సంఖ్యలో ఎక్కించుకుని ప్రయాణిస్తున్నప్పటికీ కఠినంగా వ్యవహరించకపోవటంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. వ్యవసాయ పనుల సమయంలో వివిధ ప్రాంతాల నుంచి కూలీలు ఆటోల్లో జిల్లాకు వస్తుంటారు. రేపల్లె నుంచి కూడా కృష్ణా జిల్లాకు కూలీలు తరలివస్తుంటారు. ఆటో లోపల, వెనుక, డ్రైవర్ సీటు పక్కన విచ్చలవిడిగా ప్రజలను ఎక్కించుకుని ప్రయాణాలు సాగించటంతో చాలా సార్లు ప్రమాదాలు జరిగాయి.ప్రమాదాలు జరుగుతున్నా ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అధికారులు :-పొట్టకూటి కోసం ఆటో డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగించే డ్రైవర్లు అతివేగంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. వారిని కంట్రోల్ చేయాల్సిన రవాణా శాఖ, పోలీసులు తనిఖీలు మామూలుగా చేసి ఉదాసీనంగా వదిలేయటంతో డ్రైవర్లు ప్రమాదాలకు కారకులుగా మారుతున్నారు. ఆటోల్లో అధిక సంఖ్యలో 15 నుంచి 20 మందిని వరకు ఎక్కించి ప్రయాణాలు సాగించటంతో ఏ చిన్న ప్రమాదం జరిగిన ఆటోలో వారందరూ గాయపడే పరిస్థితులు ఉన్నాయి. నాగాయలంక ఘటనలో దారుణంగా 11 మందికి గాయాలు కావటం చూస్తే ప్రతీ రోజు ఎంత మంది డ్రైవర్లు ఎక్కువ మందిని ఎక్కించుకుని ప్రయాణాలు సాగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రాణాల మీదకు వచ్చే విధంగా డ్రైవింగ్ చేసే డ్రైవర్లపై చర్యలు తీసుకోవటంలో ఉదాసీనతే ఇందుకు కారణమని పలువురు వాపోతున్నారు. ప్రకటనల్లో మాత్రం అతివేగం, భారీ లోడింగ్ చేసే వారిపై కఠినంగా వ్యవహరించి జరిమానాలు విధిస్తామని చెబుతున్నప్పటికీ అవి మాత్రం ఆచరణలో ఉండటం లేదని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ జిల్లా స్థాయి అధికారుల సమావేశాల్లో మొత్తుకుంటున్నా అందుకు తగిన చర్యలు తీసుకోవటంలో అధికారులు, సిబ్బంది విఫలం చెందుతున్నారని పలువురు వాపోతున్నారు. కొందరు డ్రైవర్లు రాత్రి వేళల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా రవాణా శాఖ, పోలీసు వారు అధికంగా ప్రజలను ఎక్కించుకుని ప్రయాణాలు సాగించే డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని, వేగనియంత్రణపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## వార్షిక జీవనోపాదుల ప్రణాళికలు పై ట్రైనింగ్



**రెడ్డిగూడెం ఏప్రిల్ 15(ఆంధ్రప్రభ):** మండలం లోని మండల మహిళా సమైఖ్య అఫిసు లో 2026-27 సంవత్సరానికి ( ఏసీ ఎల్ పి )వార్షిక జీవనోపాధుల ప్రణాళికలు తయారు చేయుటకు గాను ఈ నారీ లకు, సి అర్ పి లకు, వివో ఏ లకు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమంలో సంఘ సభ్యులు జీవనోపాధులు ఏర్పాటు చేసుకొనుటకు , కుటుంబ ఇతర అవసరాల కొరకు మరియు ఎంటర్ ప్రైజెస్ స్థాపన కొరకు కావలసిన ఋణ ప్రణాళిక తయారు చేయుటకు గాను 20 వతేది నుండి 30 వ తేదీ లోగా సభ్యురాలు వారిగా, గ్రూపు వారిగా 2026 -27 సంవత్సరానికి వార్షిక ఋణ ప్రణాలికను తయారు చేయడం జరుగుతుంది.అప్పుడు మాత్రమే బ్యాంకు మేనేజర్ గారు ఎస్ హెచ్ జి బ్యాంకు లోన్ గ్రౌండింగ్ చెయ్యాలి అని తెలియజేయడం జరిగింది.అలాగే ఈ రోజు ట్రైనింగ్ పూర్తి అయిన వివో లలో ఈ రోజు వివో మీటింగ్ లను ఏర్పాటు చేసుకొని, గ్రూపు వారిగా సమావేశాలను 20 వ తేదీ లోగా పూర్తి చేసుకొని 20 వతేదీ నుండి ఈ నెల 30 వ తేదీ లోగా ఏసి ఎల్ పి సర్వే పూర్తి చెయ్యాలి అని తెలియజేయడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో సీసీ లు రత్నావలి, మణి, సిబ్బంది శుభాషిణి, సంధ్యారాణి, అన్ని గ్రామాల వివో ఏ లు, ఈ నారీ లు, సిఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.


**LOST OF DOCUMENT**

I, **LUKKA SIVA NAGESWARAMMA** W/o. PARASURAM, Resident of Door No.148, Royyuru Village, N.T.R. District, Andhra Pradesh, I was lost the Original Sale Deed documents bearing **no.1103/2005** when I went to Kanchikacherla Centre for taking xerox copies for Registration purpose. if anybody finds, please return to the above address. **Contact : 9177839181**

**CHANGE OF NAME**

I, **CHIPPADA SHIVA** ( OLD Name) Resident of D.NO:7-184, NEAR RAILWAY STATION, RAMAVARAPPADU, VIJAYAWADA ,NTR DISTRICT-521108 A.P, india. Hence I have changed my name to **CHIPPADA SIVA** S/O CHIPPADA TATA Here after my name is known as **CHIPPADA SIVA.**(New Name)

**CHANGE OF NAME**

I, **NALAM RADIKA** (Old Name) resident of 20-4-15, F.No. 502, 5th Flr, HRT SANJANA APARTMENTS LOTUS LAND MARK KEDERESWARA PET, VIJAYAWADA, N.TR DISTRICT, A.P., Hence I have Changed My Name to **NALAM RADHIKA** (New Name) W/o. NALAM NAGA VENKATA SATYA SURESH, hereafter My Name is Known AS **NALAM RADHIKA** W/o. NALAM NAGA VENKATA SATYA SURESH.

**CHANGE OF NAME**

I, **DONE SARASWATHI** ( OLD Name) Resident Of 2-77,KOTHAPALLI, GHANTASALAPALEM, GHANTASALA MANDALAM KRISHNA DISTRICT-521133, A.P, india. Hence I have changed my name to **DONE SARASWATI** W/O DONE SOMESWARA RAO Here after my name is known as **DONE SARASWATI.**(New Name)

**CHANGE OF NAME**

I, **CHERUVU VISWANADHA SHARMA** (Old Name), S/o **Cheruvu Seshu,** D.No. 43-103/1-68, Sistlavari Street, Opp. Green meadows Apartment, Ajithsingh Nagar, Vijayawada, NTR District, Andhra Pradesh. I have changed my name as **CHERUVU VISWANATHA SARMA** (New Name). Hereafter my name is known as **CHERUVU VISWANATHA SARMA** (New Name) S/o **Cheruvu Seshu.**


# పూర్తి పారదర్శకతతో జనగణన

- కచ్చితమైన డేటా సేకరణకు ప్రాధాన్యమివ్వాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 16 (ఆంధ్రప్రభ):** జనగణన విధులను అత్యంత నిబద్ధత, పారదర్శకత, జవాబుదారీతనంతో నిర్వర్తించాలని డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. కచ్చితమైన డేటా సేకరణ దేశ అభివృద్ధి ప్రణాళిక లకు బలమైన పునాదిగా నిలుస్తుందని, అందువల్ల ప్రతి అధికారి, సిబ్బంది తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకుని పనిచేయాలని సూచిం చారు. కొండపల్లి మున్సిపల్ కార్యాల యంలో గురువారం సాయంత్రం సెన్సెస్-2027కు సంబంధించి ఎన్యూ మరేటర్లు, సూపర్వైజర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ సెన్సెస్-2027కు సంబంధించిన తొలి దశ (హౌస్ లిస్టింగ్ హౌసింగ్ సెన్సస్)పై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొం దించుకోవాల న్నారు. శిక్షణ కార్యక్ర మం ద్వారా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఇందులో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయడమే అసలు విజయమన్నారు. ఈసారి జనగణన ప్రక్రియ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడ నుందని తెలిపారు. మొబైల్ యాప్లు, ఆన్లైన్ మాడ్యూళ్లు, డేటా అప్లోడింగ్ వ్యవస్థలపై సిబ్బంది పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక లోపాలు, డేటా ఎంట్రీ పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జనగణన ద్వారా లభించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు, సంక్షేమ పథకాల అమలుకు, వనరుల సమర్థ వినియోగానికి కీలకమన్నారు.



హాజరైన ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు

కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా | ROSARB, విజయవాడ**

డి.నెం.54-15-5, ఫ్లాటు నెం.301 & 302, 4వ అంతస్థు, ధూమ్ కాంప్లెక్స్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, NTR హెల్త్ యూనివర్సిటీ, విజయవాడ-520008, ఆం.ప్ర., ఫోన్ : 0866 2428152, ఈ-మెయిల్ ఐడి : sarvij@bankofbaroda.com

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన** అనుబంధం-4-ఎ (రూల్స్ 8(6) & 9(1) చూడగలరు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్డ్ చేయబడి **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతాలు యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు 'ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/ తనఖాదారు(లు/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

**ఋణగ్రహీత(లు), హామీదారు(లు) & తనఖాదారు(లు) పేర్లు మరియు చిరునామా : ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు :** **మెస్సర్స్ డివిఆర్ ఇంజనీరింగ్ కంపెనీ, (ప్రొప్రయిటర్గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ దివ్యకోలు వెంకటరావు), చిరునామా :** #188బి, 5వ రోడ్, ఐడిఎ కొండపల్లి, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521228. **శ్రీ దివ్యకోలు వెంకటరావు, తండ్రి : శ్రీ దివ్యకోలు పిచ్చయ్య (ప్రొప్రయిటర్), చిరునామా :** 74-24-16, ధనేకుల వారి వీధి, ఆశోక్నగర్,విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520007. **శ్రీమతి నలుకుర్తి నళిని ఆశాలత, భర్త : శ్రీ జాన్ విన్సన్ (హామీదారు),** యస్.కేతన్కొండ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521456.

స్థిరాస్తి వివరములు : కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం యస్ఆర్ఓ, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి ఏపిఐఐసి ఐఎఎల్ఎ పంచాయితీ ఏరియా, కొండపల్లి గ్రామం, ఆర్.యస్.నెం.114 మరియు తదుపరి ఆర్.యస్.నెం.114/1ఎ1 & 114/1ఎ3 లలోని ఇండస్ట్రియల్ ప్లాటు నెం.188-బి తో గల 907.64 చ.గ.లు లేదా 758.90 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలము యావదాస్థి మెస్సర్స్ డివిఆర్ ఇంజనీరింగ్ కంపెనీ, ప్రొప్రయిటర్గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ దివ్యకోలు వెంకటరావు గారి పేరున కలదు. హద్దులు : **తూర్పు** : 18 మీటర్లు వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ప్లాటు నెం.188ఎ స్థలము, **పడమర** : ప్లాటు నెం.164బి స్థలము, **ఉత్తరం** : ప్లాటు నెం.187ఎ.

స్వాధీనం యొక్క స్వభావము : భౌతికం | తెలిసిన మేర ఎన్కంబరెన్సెస్ : లేవు

బ్యాంకు వారికి గల బకాయి మొత్తం : **తేది.30-11-2025** నాటికి బకాయి మొత్తము **రూ.4,06,88,470.00** (అక్షరాల నాలుగు కోట్ల ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల డెభ్భై రూపాయలు మాత్రమే) + **తేది.01-12-2025** నుండి తదుపరి వడ్డీ ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు & ఎన్పిఏ తేది నుండి తిరిగి చెల్లించే తేది వరకు అయిన ఖర్చులు.

**రిజర్వు ధర : రూ.80,17,000/- (అక్షరాల ఎనభై లక్షల పదిహేడు వేల రూపాయలు మాత్రమే)**
**ధరావత్తు : రూ.8,01,700/- (అక్షరాల ఎనిమిది లక్షల ఒక వెయ్యి ఏడు వందల రూపాయలు మాత్రమే)**
**బిడ్ పెంపుదల: రూ. 25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)**

**ఇ-వేలం తేది మరియు సమయం : 06.05.2026 మ॥ 02.00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు**
(అమ్మకం పూర్తయ్యే వరకు ఒక్కొక్కటి 10 నిమిషాల చొప్పున సమయం పొడిగింపుతో)
**ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం : తేది.02.05.2026 ఉ॥ 12.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు**

గమనిక : అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్: https://www.bankofbaroda.in/e-auction.htm మరియు ఆన్ లైన్ ఆక్షన్ పోర్టల్ https://Baanknet.com లింక్ను చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి, టెలిఫోన్ నెం. : **0866 2428152**, మొబైల్ నెం.: **96663 80310** నందు సంప్రదించగలరు.

తేది: **16.04.2026** ప్రదేశం: విజయవాడ | సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా